ప్రముఖ సాంస్కృతిక సంస్థ శారదా కల్చరల్ ప్రత్యక్ష ప్రసార కార్యాలయాన్ని వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాయకుడు చింతల పూడి త్రినాథరావు, సంస్థ అధినేత శారద తదితరులు పాల్గొన్నారు.

- ముషీరాబాద్, ఫిబ్రవరి 12

శ్రీవారి బ్రహ్మోత్సవాలు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 12: ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం మంత్రపుష్పం, సాయంత్రం 6 గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం తదితర కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. దేవాలయ ధర్మాధికారి కళా వి.ఎస్. జనార్దన్‌మూర్తి పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు జరిగాయి.

ఏజెన్సీ విధానం రద్దు చేయాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 12 : వాటర్ బోర్డులో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఏజెన్సీ విధానం రద్దు చేయాలని, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు, బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు పి.నారాయణ డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్ర సుందరయ్య విజ్ఞానకేంద్రంలో యూనియన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు బోర్డు నుంచి నేరుగా వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రాజారత్నం, బాల్‌రాజ్, ఆంజనేయులు, కృష్ణయ్య, స్వామి, వాసు, రమేశ్ తదితరులు ఉన్నారు.

మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తాం

ముషీరాబాద్, ఫిబ్రవరి 12: అడిక్‌మెట్ డివిజన్ ఎస్ఆర్‌టీ క్వార్టర్స్‌లో మంచినీరు, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ జలమండలి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జలమండలి అధికారులతో కలిసి టీఆర్‌టీ క్వార్టర్స్‌లో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బస్తీల్లో పాదయాత్రల ద్వారా ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడూ తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఇటీవల డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి పనులు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. దశలవారీగా డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం మోహన్‌రాజ్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఎస్ఆర్‌టీ క్వార్టర్స్‌లో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

శత సమీర కవితా సంపుటి ఆవిష్కరణ

ముషీరాబాద్, ఫిబ్రవరి 12: ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న పుస్తక ప్రదర్శనలో భాగంగా సోమవారం రవ్వా శ్రీహరి ప్రదాన వేదికపై డాక్టర్ నలబోల విజయ్‌కుమార్ రచించిన శత సమీర కవితా సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్టు మురళీకృష్ణ, బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ పాల్గొని శత సమీర పుస్తకాన్ని ఆవిష్కరించారు. కవి యాకుబ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టి.రమేశ్‌రాజు, సినీ దర్శకుడు రమేశ్‌రాజా, కోయా చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

తాందార్ డైరీ ఆవిష్కరణ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 12 : తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ మ్యానుఫ్యాక్చర్స్ డీలర్స్, రిఫేరర్స్, లీగల్ మెట్రాలజీ ఆధ్వర్యంలో రూపొందించిన తాందార్ 2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం గాంధీనగర్‌లోని తూనికలు కోలత శాఖ కార్యాలయంలో నిర్వహించారు. లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ కే సిద్ధార్థ కుమార్ డైరీని ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.డి. రబ్బానీ, కార్యదర్శి ఎ.వి. ప్రసాద్, ఉపాధ్యక్షుడు గిరిధర్, అసోసియేషన్ కోశాధికారి టి.నరేశ్, సంయుక్త కార్యదర్శి అజిత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడిగా శ్యామ్ కుర్మ

కనకాల శ్యామ్ కుర్మను సత్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

కవాడిగూడ, ఫిబ్రవరి 12: బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడిగా మలక్‌పేట నియోజక వర్గానికి చెందిన కనకాల శ్యామ్ కుర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం దోమలగూడలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీ యువజన సంఘం జాతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యువజన సంఘం జాతీయ అధ్యక్షుడిగా ఎనన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు. అదే విధంగా బీసీ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడిగా రావులకోల్ నరేశ్‌కుమార్ ప్రజాపతిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

ప్రజలకు ప్రజాప్రతినిధులు అండగా ఉండి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. సోమవారం మల్లేపల్లి డివిజన్‌కు చెందిన పలువురు ఎంపీ ఒవైసీని కలిసి తమ సమస్యలను విన్నవించారు. దీనికి స్పందించిన ఆయన వెంటనే మల్లేపల్లి కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్‌ను పిలిచి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.

- మెహిదీపట్నం ఫిబ్రవరి 12

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే టోలిచౌకిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.

- మెహిదీపట్నం ఫిబ్రవరి 12

బాధితులకు న్యాయం చేయాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 12 : అన్యాయంగా తమ ఇండ్లు కూల్చారని గాంధీనగర్ డివిజన్ స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసులు చేపట్టిన నిరాహారాదిక్షకు సోమవారం ముషీరాబాద్ బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ కన్వీనర్ పూస రాజు మాట్లాడుతూ.. అన్యాయంగా ఇండ్లు కూల్చడం సరికాదని, బాధితులకు వెంటనే న్యాయం చేయాలని డిమండ్ చేశారు. నాయకులు ఎం.ఉమేశ్, సదానంద్ ముదిరాజ్, రమేశ్

బాధితులకు మద్దతు తెలుపుతున్న పూస రాజు తదితరులు

రామ్, ఎ.వినయ్‌కుమార్, నవీన్ గౌడ్, శివాజీ, ఆనంద్, రాజాగౌడ్, కనకేశ్, నర్సింగ్‌రావు. ఎ. ఆకంత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫించన్ డబ్బులు రాక దివ్యాంగులు ఇబ్బందులు

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 12 : ఫించన్లపై ఆధారపడి జీవిస్తున్న దివ్యాంగులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని శాంతి దివ్యాంగుల సంఘం అధ్యక్షురాలు శ్రీగిరి రజిని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఛత్రినాకలో దివ్యాంగులతో ఆమె సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో సమయానికి ఫించన్లు అకౌంట్‌లోకి వచ్చేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఫించన్‌దారులను పట్టించుకోవడం లేదన్నారు. ఫిబ్రవరి నెల 12 రోజులు గడుస్తున్నప్పటికీ ఫించన్లు అకౌంట్‌లో వేయకపోవడంతో దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఫించన్ల డబ్బులను అకౌంట్‌లో వేయాలని ఆమె డిమాండ్ చేశారు.

అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్‌గా హరిభూషణ్‌రావు

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 12 : శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని అఫ్జల్‌గంజ్ నూతన ఇన్‌స్పెక్టర్ హరిభూషణ్‌రావు అన్నారు. కాగా సైబర్ క్రైం విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆయనను ఇటీవల నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన సోమవారం పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలను స్వీకరించారు.

క్రిస్టియన్ జేఏసీ ఉద్యమకారులకు సంక్షేమ ఫలాలు ఇవ్వాలి

రవీంద్రభారతి, ఫిబ్రవరి12 : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం చేసిన తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ ప్రతినిధులకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు ఇవ్వాలని తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ చైర్మన్ జిలుకర రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం క్రైస్తవులు జేఏసీగా ఏర్పడి మిలియన్ మార్చ్, సకల జనులసమ్మెలో పాల్గొన్నామన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ ప్రతినిధులకు సంక్షేమ ఫలాలు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రత్నకుమార్, దాసరి శ్యాంరావు, రమేశ్, సారయ్య, లూదియా తదితరులున్నారు.

మాజీ మంత్రి మహమూద్ అలీకి సన్మానం

తెలంగాణకు బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సీఎంగా రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేశారని మాజీ హోం మంత్రి మహ్మద్ మహమూద్ అలీ అన్నారు. సోమవారం మహమూద్ అలీ నేతృత్వంలో కృష్ణా జలాలపై తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం మంగళవారం నల్లగొండలో జరుగనున్న సభ గురించి ఏర్పాటు చేసిన సమావేశంలో నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కు మార్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మాజీ హోంమంత్రి మహ్మద్ మహమూద్ అలీని శాలువాతో సన్మానించారు.

- మెహిదీపట్నం ఫిబ్రవరి 12

జీహెచ్ఎంసీ షాపులను ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చారని..

అబిడ్స్, ఫిబ్రవరి 12 : గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో ఉన్న జీహెచ్ఎంసీ షాపులను ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చి కొందరు అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకుడు జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన అసిస్టెంట్ కమిషనర్ రాధికకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోఠి కామత్ హోటల్ పక్కన జీహెచ్ఎంసీ షాపులు ఉన్నాయని, అదే విధంగా అబిడ్స్ జీహెచ్ఎంసీ కాంప్లెక్స్‌లో కొన్ని దుకాణాలు ఖాళీగా ఉన్నాయని, దుకాణాలు పొందిన వారు లక్షలలో బకాయిలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వారం రోజులలో సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఫిర్యాదు చేసిన వారిలో అహ్మద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదివితేనే మంచి మార్కులు

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 12. విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి మార్కులు సాధిస్తారని మోటివేషన్ స్పీకర్ గంపా నాగేశ్వర్‌రావు అన్నారు. సోమవారం శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ నేతృత్వంలో ఆసిఫ్‌నగర్ మండల ట్రస్మా స్కూల్స్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షా సమయంలో ఏ మాత్రం ఆందోళన చెందకుండా పరీక్షలను రాయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను ట్రస్మా అధ్యక్షుడు బి గాలయ్య, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు

మోటివేషన్ స్పీకర్ గంపా నాగేశ్వర్‌రావును సన్మానిస్తున్న ట్రస్మా అధ్యక్షుడు బి గాలయ్య,విద్యా సంస్థల ప్రతినిధులు

ఉమామహేశ్వర్, ప్రధాన కార్యదర్శి సయీద్ అహ్మద్ సత్కరించారు. ప్రధాన విద్యాధికారి సురేశ్, ఏజీఎం క్రిష్ణ, రీజనల్ ఇన్‌చార్జి హరి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ అడమ్స్ స్కూల్ వార్షికోత్సవం

సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న సెయింట్ అడమ్స్ విద్యార్థులు

రవీంద్రభారతి, ఫిబ్రవరి12 : సెయింట్ అడమ్స్ హైస్కూల్ వార్షికోత్సవాలు సోమవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. సంస్కృతి ఉత్సవ్ పేరిట జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు చక్కటి సాంస్కృతిక అంశాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింభించేలా చిన్నారులు పలు సాంస్కృతిక అంశాలు ప్రదర్శించారు. కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ శ్రీభాష్యం శ్రావణ్‌కుమార్ పలువురి విద్యార్థులకు, అధ్యాపకులకు మెమెంటోలు అందజేశారు.

బూత్ చలో అభియాన్

భారతీయ జనతా పార్టీ బూత్ చలో అభియాన్ కార్యక్రమాన్ని గోషామహల్ నియోజకవర్గంలో నిర్వహించారు. జగన్నాథ్ ద్వారా పోలింగ్ బూత్ నంబర్ 113, 114,115లలో ఓటర్లను కలిసి కరపత్రాలను బీజేపీ రాష్ట్ర హెడ్ క్వార్టర్ ప్రోగ్రాం ఇన్‌చార్జి డి. గోపాల్‌జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి, సందీప్‌సింగ్, జుగల్ కిశోర్, డి. సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

-అబిడ్స్, ఫిబ్రవరి 12

మార్కండేయ జయంతి

చిక్కడపల్లి,ఫిబ్రవరి 12: గాంధీనగర్ డివిజన్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం పూర్వ అధ్యక్షుడు వినయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరైన ప్రసంగించారు. సంఘం అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్, రాజ్ మోహన్, బోనం ఊర్మిళ, బలరాజ్, వెకంటేశ్, రఘునాథ్, పాపయ్య, కోట నిరంజన్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలి రావాలి

సమావేశంలో మాట్లాడుతున్న రాకేశ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 12 : కృష్ణానది జిలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం పార్టీ అధినేత కేసీఆర్ 13న తల పెట్టిన నల్గొండ బహిరంగ సభకు గాంధీనగర్ డివిజన్ నుంచి పెద్ద ఎత్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్ తెలిపారు. సోమవారం డివిజన్‌లోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే ముఠా గోపాల్ నేతృత్వంలో సభకు మంగళవారం ఉదయం 10 గంటలకు డివిజన్ నుంచి బయలు దేరడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ, ముఠా నరేశ్, సత్యనారాయణ, పాశం రవి, శ్రీకాంత్, బి. కరణ్, దేవయ్య, సుదాకర్ పాల్గొన్నారు .

నృత్య కళ ను భావితరాలకు అందించాలి

విజయమాధవి సాంస్కృతిక సేవా అకాడమీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన జాతీయ స్థాయి నృత్య సంగీత ఫెస్టివల్ సందర్భంగా భారతీయ శాస్త్రీయ సాంప్రదాయ నృత్యకళలను పరిరక్షిస్తూ కళాకారులను తీర్చిదిద్దుతున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రఖ్యాత నృత్య గురువులను, నృత్యాంశాలను వేదికపై ప్రదర్శించిన ఔత్సాహిక కళాకారులను ఈ సందర్భంగా గురువులు రాధామోహన్ దంపతులు, విజయమాధవి, అను, శశికళారెడ్డి, రాణి, విమల పాల్గొని ఘనంగా సత్కరించారు.

- తెలుగు యూనివర్సిటీ

గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా మహేశ్‌యాదవ్

కాచిగూడ, ఫిబ్రవరి 12: కాచిగూడకు చెందిన ఎం. మహేశ్‌యాదవ్ టీపీసీసీ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ టీపీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి సోమవారం మహేశ్‌యాదవ్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల నర్సింహారెడ్డి, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓబీసీల కులగణనలో కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యం

రవీంద్రభారతి, ఫిబ్రవరి12 : దేశవ్యాప్తంగా బీసీల కులాల లెక్కలు తీయాలని ఉద్యమాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఓబీసీల విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నదని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు టి.విక్రమ్‌గౌడ్ మండి పడ్డారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఓబీసీల జనాభా లెక్కలు లేక విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఓబీసీలు తీవ్ర అన్యాయానికి గురువుతున్నారని అన్నారు. 60 శాతం ఉన్న బీసీలకు కేవలం 27 శాతం రిజర్వేషన్లు మాత్రమే దక్కుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ, ఆర్థిక రంగాలలో బీసీలకు చోటేలేదని చెప్పారు. ఓబీసీ ప్రధాన మంత్రి అయ్యి ఉండికూడా నరేంద్రమోదీ బీసీల లెక్కలు తేల్చకుండా బీసీలను మోసం చేస్తున్నారని ఇప్పటికైనా బీసీ కులగణన చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకూరి కిరణ్, విజయ్, మహేశ్‌యాదవ్, బీసీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కాచిగూడ, ఫిబ్రవరి 12: పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. బర్కత్‌పురలోని భూమన్నలైన్ ప్రాంతానికి చెందిన గోపాల్ ఆరోగ్యం బాగా లేదు. దీంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా సోమవారం గోపాల్‌కు మంజూరైన రూ .1.20లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కేంద్ర మంత్రి, కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్‌తో కలిసి అందజేశారు. కన్నె రమేశ్‌యాదవ్,

గోపాల్‌కు చెక్కును అందజేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

సుభాష్‌పటేల్, ఆర్. సంతోష్, భీంరాజ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

14న వసంత పంచమి

అంబర్‌పేట, ఫిబ్రవరి 12 : అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ బుధవారం అంబర్‌పేట మహంకాళి దేవాలయంలో వసంత పంచమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారిని చప్పన్ భోగీ(56 రకాల మిఠాయిలు)తో అలంకరణ చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

వాలెంటైన్స్ డేను అడ్డుకొని తీరుతాం

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 12: స్వదేశీ సాంప్రదాయం పరిరక్షణ కోసం వాలంటైన్స్ డేను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం అబిడ్స్ జీపీవో ఎదుట వాలెంటైన్స్ డే గ్రీటింగ్ కార్డులని వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు, కార్యకర్తలు దహనం చేశారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వా, నాయకులు రాహుల్, సుమంత్, ప్రవీణ్‌లు మాట్లాడుతూ.. తల్లి దండ్రులు తమ పిల్లలను ఫిబ్రవరి 14వ తేదిన బయటకు పంపవద్దని సూచించారు.

ప్రేరణ శిక్షణ తరగతులు

గోల్నాక, ఫిబ్రవరి 12 : నేడు బడ్జెట్ ప్రైవేటు పాఠశాలల యాజామాన్యాల సభ్యులకు ట్రస్మా ఆధ్వర్యంలో ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్ సోమవారం ఒక ప్రకటనలతో తెలిపారు. పటాన్‌చెర్వు ఎల్లంకి ఇంజినీరింగ్ కాలేజీలో మంగళవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించే ఈ శిక్షణ తరగతులకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బడ్జెట్ ప్రైవేటు స్కూల్ యాజామాన్యాల సభ్యులు పాల్గొనాలని ఆయన కోరారు.

ఇమామ్‌పురాలో బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకలు

జియాగూడ, ఫిబ్రవరి 12: జియాగూడ డివిజన్ ఇమామ్‌పురాలో బొడ్రాయి నాభిశిల, రేణుక ఏల్లమ్మ నూతన విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు జరుగుతున్నాయి. సోమవారం ఇమామ్‌పురా నవభారత్ సంఘం వద్ద వేద పండితులు బొడ్రాయి ప్రతిష్ఠ పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నవభారత్ సంఘం ప్రతినిధులు ఎ. యాదయ్య, ఆర్. బాలకిషన్, జి. వినయ్‌కుమార్, ఎం. మహేశ్ బాబు, నర్సింగ్‌రావు, ఎం. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు, యువకుల నూతనోత్తేజం కోసం కృషిచేస్తా

రవీంద్రభారతి, ఫిబ్రవరి12 : మోటివేషనల్ స్పీకర్ ట్రైనర్ గంప నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఇటీవల నిర్వహించిన ట్రైన్ ది ట్రైనర్ కార్యక్రమం 24 రోజుల పాటు ఆన్‌లైన్‌లో 2 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ నిర్వహించింది. నగరంలోని మినర్వగ్రాండ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ డైరెక్టర్ ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా శిక్షణ పొందిన సీహెచ్ అభిషేక్ సర్టిఫైడ్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్‌గా డైరెక్టర్ ఆదినారాయణరెడ్డి నుంచి సర్టిఫికెట్‌ను అందుకున్నారు.

లంగర్‌హౌస్‌లో రహ్నుమయి కేంద్రం ప్రారంభం

ప్రభుత్వ పథకాలు, సేవలు అందించడానికి లంగర్‌హౌస్‌లోని మహ్మద్ మసీద్‌లో ఏర్పాటు చేసిన రహ్నుమయి కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ బీసీ,ఎస్సీ, మైనార్టీ సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ సోమవారం ప్రారంభించారు. హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఫౌండేషన్ అధ్యక్షుడు ముజ్జబా హాసన్ అస్కారి, ఉస్మాన్‌బిన్ అల్‌హజారి, మహమ్మద్ సమద్‌ఖాన్ పాల్గొన్నారు.

- మెహిదీపట్నం ఫిబ్రవరి 12

ఉత్తర్ ప్రదేశ్‌లో నిర్మించిన అయోధ్య రామ మందిరానికి ఇటీవలే తన

ఉత్తర్ ప్రదేశ్‌లో నిర్మించిన అయోధ్య రామ మందిరానికి ఇటీవలే తన ద్విచక్ర వాహనంపై వెళ్లి వచ్చిన గుడిమల్కాపూర్ కువర్జీగుడాకు చెందిన విఠల్‌ను సన్మానించిన మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బంగారి ప్రకాశ్ తదితరులు.

- కార్వాన్, ఫిబ్రవరి 12

రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి

తెలుగు య